ఆహార కల్తీపై ప్రజలు గళం విప్పాలి

- కల్తీరాయుళ్లలో భయం పెరిగేలా కఠిన నిబంధనలు రూపొందిస్తాం
- సింథటిక్ రంగుల వాడకం- ఆరోగ్యానికి హానికరం
- ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం
- రాష్ట్ర శాసనసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

దిశ, ఏపీ బ్యూరో: ఆహార పదార్థాల కల్తీపై ప్రజలు ఎప్పటికప్పుడు గళం విప్పాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజలు కూడా ఉద్యమిస్తే ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టవచ్చని, కల్తీపై ప్రజలు ఫిర్యాదులు చేస్తే తగు చర్యల్ని చేపడుతున్నామని తెలిపారు. అలాగే కల్తీకి పాల్పడే వారిలో మరింత భయం పెరిగేలా కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా నిబంధనల మార్పు కోసం ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ అఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) అధికారులతో కూడా చర్చించనున్నామని వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో శుక్రవారం సభ్యులు గల్లా మాధవి, అదిరెడ్డి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సత్యకుమార్ సమాధానమిస్తూ గత వైసీపీ ప్రభుత్వం ఆహార పదార్థాల తనిఖీల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసినందున ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆహార కల్తీ ఘటనల గురించి టోల్ ఫ్రీ నెంబర్లు (1800425 3857, 08645-297245) ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

* తనిఖీలు కొనసాగిస్తున్నాం....

2023-24 నుంచి 2026 జనవరి వరకు మొత్తం 16,730 నమూనాలు పరీక్షించగా వాటిలో 1,407 నమూనాలు సురక్షితమైనవి కావని, నాణ్యత లేదని, నకిలీ బ్రాండ్ తో విక్రయిస్తున్నారని తేలిందన్నారు. కల్తీకి పాల్పడిన వారిని న్యాయస్థానాల్లో ప్రాసిక్యూషన్ చేయడం ద్వారా జరిమానా విధించడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం చట్టప్రకారం 'అన్ సేఫ్' కేటగిరిలో మాత్రమే గరిష్టంగా అరునెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. దీనివల్ల కల్తీకి పాల్పడే వారిలో భయం ఉండడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత నిబంధనలను మరింత కఠినతరం చేసేందుకు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆథారిటీ అఫ్ ఇండియా అధికారులతో సంప్రదిస్తామని తెలిపారు. తిరుమల తిరుపతి, కర్నూలు, విశాఖ, గుంటూరులలో రాష్ట్ర స్థాయి ప్రయోగశాలలు రాబోతున్నాయన్నారు. ఐపీఎం పరిధిలో 720 పోస్టులు మంజూరు కాగా కేవలం 144 మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలి పారు. ఇటీవల 150 పోస్టుల భర్తీకి సీఎం అనుమతించారని తెలిపారు.

* రంగుల ఆహార పదార్థాలతో ఎర..

ఇటీవల గుంటూరు, విజయవాడ, రాజమహేంద్రవరం వంటిచోట్ల తనిఖీలు జరిపినప్పుడు ఆహార పదార్థాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు తేలిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభకు తెలిపారు. చిల్లీ చికెన్ వంటి వంటకాలు ఎర్రగా కనిపించేందుకు, బెల్లంలో కూడా గోధుమ రంగు రావడానికి సింథటిక్స్ కలర్స్ వాడుతున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. రంగు బాగుందన్న భ్రమలో సదరు ఆహార పదార్థాలను స్వీకరిస్తున్నారన్నారు. వీటిని ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా హానికరమని, దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో మార్పుతెచ్చేందుకు విస్తృతస్థాయిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఇతర ప్రదేశాల్లో హోర్డింగుల్ని ఏర్పాటు చేయడం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం వంటి ప్రచార మార్గాల్ని అనుసరిస్తున్నామని మంత్రి తెలిపారు.

* "డార్క్ స్టోర్స్"పై నిఘా...

ఈ-కామర్స్ డార్క్ స్టోర్స్ (సత్వర వాణిజ్యం) పై నిఘా పెట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శాసన సభలో వెల్లడించారు. రాష్ట్రంలో 277 ఈ-కామర్స్ స్టోర్లున్నాయని చెప్పారు. డార్క్ స్టోర్లకు ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ అఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగానే వీటిని కూడా ఐపీఎం ద్వారా తనిఖీలు చేస్తున్నామన్నారు. డార్క్ స్టోర్స్ లో 2023-24లో 17, 2024-25లో 27, 2025-26లో ఇప్పటివరకు 24 తనిఖీలు చేపట్టామని మంత్రి సత్యకుమార్ వివరించారు.

వాళ్లది విధ్వంస పాలన

- వైసీపీ హయాంలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి...
- అప్పులే మిగిల్చారు.. పథకాలనూ పక్కన పెట్టారు
- ప్రతి పైసా ప్రజా సంక్షేమానికే ఖర్చు
- 15 ఏళ్లు అధికారంలో ఉంటాం
- అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

దిశ, ఏపీ బ్యూరో: గత ప్రభుత్వం విధ్వంసం, విచ్ఛిన్నంతో కూడిన పాలన సాగిస్తే కూటమి ప్రభుత్వం దూరదృష్టి, దక్షత, దార్శనికతతో కూడిన పాలన అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టివేశారని స్పష్టం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనకున్న పరిమిత వనరులను ఎంత సమర్థవంతంగా వినియోగించుకోవాలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే అర్థమవుతుందని, ఈ బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని, బడ్జెట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా కనిపించిందని కొనియాడారు. శుక్రవారం ద్రవ్య వినిమయ బిల్లుపై శాసన సభలో మాట్లాడారు.

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అభివృద్ధి.. సంక్షేమం.. పారదర్శకత.. జవాబుదారీతనం.. ప్రతి అడుగులో ఈ నాలుగు అంశాలే ఆలంబనగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గ దర్శనంలో, సుదీర్ఘ పరిపాలనా అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం త్వరలో రెండేళ్ల పాలన పూర్తి చేసుకోబోతోంది. ఈ రెండేళ్ల కాలంలో రెండు పూర్తిస్థాయి బడ్జెట్లు ప్రవేశపెట్టాం. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసి సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్నాం. ఒక్క సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం.

* విద్యుత్ సంస్థలకు భారీ నష్టం

వైసీపీ అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ సంస్థలు భారీగా నష్టపోయాయి. 2014-19 మధ్య చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను వైసీపీ నాయకులు ఇష్టానుసారం రద్దు చేయడం వల్ల డిస్కంలకు రూ.12,250 కోట్ల నష్టం వచ్చింది. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఐదేళ్ల అసమర్థ విధానాల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలు రూ.1.29 లక్షల కోట్ల మేర నష్టపోయాయి. ఆ భారాన్ని విద్యుత్ బిల్లుల రూపంలో మళ్లీ ప్రజల మీదనే మోపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానాలను రద్దు చేసి ట్రూ డౌన్ పేరిట ఛార్జీలు తగ్గించాం.

నిధులు వినియోగించడంలో విఫలం

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.10,500 కోట్ల నిధులను వినియోగించుకోవడంలో కూడా వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఇందులో రూ.1,800 కోట్లు పీఎంఏవై అర్బన్, అర్బన్ రెజునివినేషన్ మిషన్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్స్ ఫర్ ఓబీసీ, ఈబీసీ, డీ నోటిఫైడ్ తెగలు, పీఎం యశస్వి కింద రావాల్సిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు చెల్లించకపోవడంతో వెనక్కి వెళ్లిపోయాయి. తద్వారా పట్టణాల్లో అభివృద్ధి నిలిచిపోయింది. రాష్ట్ర విద్యార్థులు, యువత నష్టపోయింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకి రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా రూ.8,700 కోట్లు నిరుపయోగం అయిపోయాయి. ఫలితంగా కేంద్ర పథకాల అమలు ఆగిపోయింది. గత ప్రభుత్వంలో పూర్తి చేయకుండా వదిలేసి వెళ్లిన పులివెందుల, డోన్, ఉద్దానం ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కేటాయించి, మల్టీ విలేజ్ స్కీం ప్రాజెక్టులను ఈ వేసవిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. మరో రూ.7,910 కోట్లతో ఐదు జిల్లాల పరిధిలో మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ప్రారంభించామన్నారు.

* రూ.9.74 లక్షల కోట్ల మేర అప్పులు

గత ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన, ఆర్థిక అరాచకం కారణంగా రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. రుజువులు లేకుండా రాజకీయ విమర్శలు చేయడం లేదు. ఆర్థిక విధ్వంసం, ప్రకృతి విధ్వంసం, పర్యావరణ విధ్వంసం ఇలా ప్రతి అడుగులో మీరు చేసిన విధ్వంసం దాని వల్ల రాష్ట్రం ఎంత నష్టపోయింది. ప్రజలకు ఎంత నష్టం జరిగింది. ప్రతి అంశం లెక్కలతో సహా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జులై 2024లో విడుదల చేసిన శ్వేతపత్రంలో ఉన్న వివరాల ప్రకారం వెళ్ళిపోయిన పాలకులు రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మా మీద వేసి వెళ్లారు. అందులో వివిధ శాఖల పరిధిలో పనులు చేయించుకుని కాంట్రాక్టర్లు, వెండర్లకు వాళ్ళు చెల్లించకుండా వదిలి వెళ్లిన అప్పులే రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.25 వేల కోట్లు అప్పులు చెల్లించాం. నీటిపారుదల, రోడ్లు భవనాలు, పరిశ్రమలు ఇలా శాఖల వారీగా ప్రాజెక్టుల కోసం మరో రూ.37 వేల కోట్లు విడుదల చేశాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు మిగిల్చిన అప్పులు తీరుస్తూ అదనంగా మేము కేంద్ర పథకాలకి 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే రూ.18,700 కోట్లు విడుదల చేశాం

* విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు

విద్యా శాఖలో సహచర మంత్రి, సోదరులు నారా లోకేష్ నాయకత్వంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాం. తల్లికి వందనం, మెగా పేరెంట్ టీచర్స్ మీట్ వంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల మందికిపైగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. గత ప్రభుత్వం పేద విద్యార్థులకి చదువుల నిమిత్తం ఇంటికి ఒక్కరి చొప్పున ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సాయం ఇవ్వగా మన ప్రభుత్వ ఇంట్లో ఎంత మంది చదువుకునే విద్యార్థులు ఉంటే అంత మందికి రూ.15,000 చొప్పున చెల్లిస్తుంది. తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లకు పైగా లబ్ది చేకూరుతుంది.

చంద్రబాబుతోనే కాపుల అభ్యున్నతి

- కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కూటమిదే
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

దిశ, ఏపీ బ్యూరో: కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, ఆయన హయాంలోనే కాపులకు మేలు కలిగేలా పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ కాపుల సంక్షేమానికి ఏటా బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. 2014-19 మధ్య విదేశీ విద్య కింద 1585 మంది కాపు విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించామన్నారు. ఆ 5 ఏళ్లలో రూ.153.11 కోట్లు కేటాయించామని, గత వైసీపీ ప్రభుత్వం కేవలం 81 మంది కాపు విద్యార్థులకు మాత్రమే విదేశీ విద్యా పథకం వర్తింపజేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత 331 మంది కాపు విద్యార్థులకు విదేశీ విద్యా పథకం బకాయిలు అందజేశామన్నారు. 2024-25లో కాపు సంక్షేమానికి రూ.4,440.25 కోట్లు ఖర్చు చేశామని, 2025-26లో కాపులకు రూ.5,571. 48 కోట్లు కేటాయించామని తెలిపారు. 2014-19లో సీఎం చంద్రబాబు కాపు భవనాల నిర్మాణాలకు నిధులిచ్చారని, తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాపు భవనాల నిర్మాణాలను పున:ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం కాపుల కోసం ఏడాదికి రూ.3,580 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.

★ కాపుల అభివృద్ధికి కూటమి కృషి

కాపుల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. రూ.38.63 కోట్లతో ఆటో డ్రైవర్ల సేవా పథకం అమలు చేశామని, ఈ పథకం కింద 25,756 మంది కాపు లబ్ధిదారులకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. సముద్రంలో చేపల వేట నిషేధం భృతి పథకం కింద రూ.1.02 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ పథకం ద్వారా 511 మంది కాపులకు లబ్ధి కలిగిందన్నారు. మెగా డీఎస్సీ ఆన్ లైన్ కోచింగ్ ప్రోగ్రాం ద్వారా 639 మంది కాపు అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందివ్వగా, 54 కాపు అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలు సాధించారన్నారు. కాపు నిరుద్యోగ యువతకు 50 శాతం సబ్సిడీపై రాయితీ రుణాలు అందించడానికి బడ్జెట్ లో రూ.217.79 కోట్ల కేటాయించామన్నారు. చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద 10,300 మంది కాపు లబ్ధిదారులను, గ్రూప్ ఎంఎస్ఎంఈ పథకం ద్వారా 130 గ్రూపులను గుర్తించామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి పథకం కింద 11,016 మంది కాపు మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేశామని మంత్రి సవిత తెలిపారు.

అభివృద్ధికి అడ్డుగా ఉన్న చట్టాలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

పునర్నిర్మిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోడీ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజలు ఓటేస్తేనే అధికారం..ప్రతిపక్షం..

'రూ.3.32 లక్షల కోట్లతో ప్రొగెసివ్ బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్లబట్టే అనుకున్నది సాధించగలిగాం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి.? ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఈ నిబంధనలన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలియకుండానే రాజకీయం చేస్తున్నారు. గత పాలనలో 92 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారు. కేంద్ర నిధులు దారి మళ్లించారు. ఒక్క జల జీవన్ మిషన్‌లోనే రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఆ పథకానికి 5 ఏళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. మేం అధికారంలోకి వచ్చాక పథకం సమయాన్ని పొడిగించాలని కోరాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్‌ను ప్రణాళిక చేశాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్‌ను అభినందిస్తున్నాను..' అని చంద్రబాబు తెలిపారు.

ఆస్తుల తాకట్టు.. ప్రజాధనం దుర్వినియోగం..

'గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులను తాకట్టు పెట్టారు. 12, 13 శాతంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల అప్పులను రీ షెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది. మరో రూ. లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీ షెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి తన స్వార్థంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టాం. మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. కేంద్ర నిధులతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తొలిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి వచ్చింది. స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తోంది..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

వైట్ కాలర్ క్రైమ్స్, సోషల్ సైకోల అరాచకం..

'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తాం. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారు. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాను. మావోయిస్టులను కట్టడి చేశాం, ఫాక్షనిజం రూపుమాపాం. తద్వారా ప్రగతి సాధించాం..' అని సీఎం తెలిపారు.

అప్పటి నుంచే కుట్రలు..

'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారు. ఇది కుట్రతో చేసిన నేరం. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోంది. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక కూడా అది కల్తీ నెయ్యి అని స్పష్టంగా తేల్చి చెప్పింది. దేశవ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్తకంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి తిరుమల నైవేద్యం కల్తీ చేసి ఏడుకొండల స్వామికి క్షమాపణలు చెప్పరా? శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా?..' అని సీఎం నిలదీశారు.

వికసిత్ భారత్‌పై అసెంబ్లీలో సీఎం తీర్మానం

'ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ఆత్మ నిర్భర్ వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా, రాష్ట్రాన్ని ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో మరింత బలోపేతం చేయాలి. వికసిత్ భారత్–2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడం ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. 2047 నాటికి భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టి, రాష్ట్రాని రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను సాధించేలా ఈ సభ మద్దతు కోరుతూ 'వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర–2047 సంకల్ప ప్రతిజ్ఞ' చేయాల్సిన సమయమిది. వోకల్ ఫర్ లోకల్, లోకల్ టు గ్లోబల్ అంటూ రెండు దశలలో రాష్ట్రాన్ని ఒక తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ సిద్ధాంతాలకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక ఉత్పత్తులనే వినియోగించాలి. స్థానిక వర్గాలకు మద్దతు ప్రకటించాలి. రాష్ట్రాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి దిశగా సభ్యులందరూ కలిసి సామూహిక సంకల్పాన్ని వ్యక్తపరచడం ఒక చారిత్రాత్మక అడుగు..' అంటూ సీఎం చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టగా.. దానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు

'ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వాలనే పది సూత్రాలతో 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాం. త్వరలోనే ప్రతి కుటుంబానికి ఫ్యామిలి బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కార్డును కూడా జారీ చేస్తాం. కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలన్నిటినీ ఈ కార్డు ద్వారా ఇంటిగ్రేట్ చేస్తాం. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. సర్క్యులర్ ఎకానమీతో వ్యర్థాల ద్వారా సంపద సృష్టిస్తున్నాం..'

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT SHADNAGAR
I.A. No. 366 of 2024 in O.S. No. 35 of 2022
Between:
1. Sri Gouda Ramakrishna, S/o Late Bheemaiah, Aged about 45 years, Occ: Agriculture, R/o H.No. 7-1-396/4/2, Balkampet, Sanjeevareddy Nagar, Hyderabad- 500038.
2. Smt. Gouda Kousalya, W/o Late Bheemaiah, Aged about 82 years, Occ: Agriculture, R/o H.No. 7-1-396/4/2, Balkampet, Sanjeevareddy Nagar, Hyderabad - 500038.
... Petitioners/Plaintiffs
AND
1. Daggula Balreddy S/o Chinna Mallareddy age: 62 years, agriculture, R/o Lingaraopally village, Talakondapally mandal, Rangareddy district- 509321, Telangana.
2. Bachu Anjaneyulu s/o Seetaish Age 72 Years, Occ: agriculture, Rampur village, Talakondapally mandal, Rangareddy district- 509321, Telangana.
3. Namburi Veerabadra raju S/o Pedda Sathyanarayana raju, age: 59 years, Occ: Private employee, r/o Edida seethanagaram, East Godavary district- 533 234, Andrapradesh.
4. Alluri Arpitha D/o Subbaraju. age. 40 years, Agriculture, R/o H.No: 27-17-70, Opp Murthy college, Society building, Edida seethanagaram, Bheemavaram, East Godavary district- 533231, A
5. Alluri Aruna D/o Alluri subbaraju, age 43 years, private employee, R/o Edida seethanagaram, East Godavary district- 533231. A.P.
... Respondents/Defendants
Notice to be served by publication to the Respondents/Defendants No.1 to 5
Whereas the above suit is filed by the Petitioners/ Plaintiffs for appropriate reliefs and the notices issued to the Respondents/ Defendants could not be served in the ordinary manner.
Please TAKE NOTICE that, the above **I.A No. 366/2024 in O.S. No.35/2022,** the above-named Respondents/ Defendants, are hereby required to appear **either in person or through an advocate** before the Hon'ble Court of the Senior Civil Judge, Ranga Reddy District at **Shadnagar,** on **26/03/2026,** at 10-30 A.M.
If you fail to appear before this Hon'ble Court on that date, the matter will be heard and decided in your absence and you will be set exparte in the above case against you without any further notice.
Sd/- Sri NERRA BALA GOUD, B.Com, L.L.B., K. JAYAPRAKASH GOUD Advocates, Shadnagar, Rangareddy District- 509216. Advocates for the Petitioners/Plaintiffs. Cell: 9959806868.

Omkara Assets Reconstruction Pvt. Ltd. OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED
నమోదిత కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్, ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ -641607, ఫోన్ నెం. 04212221144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028, టెలి: 022-26544000/9323642445/9167490977.

(అనుబంధం-4-ఎ) (రూల్ 8 (6) మరియు 9(1)లోని నిబంధనలను చూడుము) స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు ప్రకటన — ఇ-వేలం తేదీ: 26.03.2026

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)లోని నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఈ నోటీసు ద్వారా సాధార